



|| మంగళం భగవాను విష్ణు
మంగళం గరుడ ధ్వజః
మంగళం పుండరీకాక్షో
మంగళాయతనం హరి ||



**A.A.M.S-SRI BALAJI TEMPLE**
Opp. Nirma University, S.G. Highway, Charodi
Ahmedabad-382481 Tel:65240865/64/67.
Mob: 9824250699, 9426845957
www. balajitemple.org



Printed by : Sahitya Mudranalaya Pvt. Ltd., Ahmedabad-22.


# శ్రీ వేంకటేశ్వర స్వామి వారి
## ప్రాణప్రతిష్ఠ మహోత్సవము







# ఆహ్వాన పత్రిక


గత 60 సంవత్సరాలుగా అహ్మదాబాదు, గుజరాత్ రాష్ట్రములో ఉద్యోగ మరియు వ్యాపారాల రీత్యా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము నుండి వచ్చి, ఇక్కడ స్థిరపడిన తెలుగు వారి చిరకాల కోరిక - కలియుగ ప్రత్యక్ష దైవము మరియు ఆంధ్రుల ఇలవేల్పు అయిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయ నిర్మాణము.

అహ్మదాబాదు ఆంధ్ర మహాసభ కార్య నిర్వాహక వర్గము యొక్క ఆధ్వర్యములో నిర్మా విశ్వవిద్యాలయము ఎదురుగా, సర్ఖేజ్-గాంధీనగర్ రహదారిపై, చారోడీ గ్రామ సమీపమున తిరుమల - తిరుపతి దేవస్థానము, తిరుపతి వారి సాంకేతిక సహాయములను ఉపయోగించి గ్రానైటు రాయితో వైఖానస ఆగమ శాస్త్రము ప్రకారము ఆలయము నిర్మించబడినది.

ఈ దేవాలయము నందు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పూజా కార్యక్రమములు కూడా వైఖానస ఆగమ శాస్త్రము ప్రకారము జరుపబడును.



శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రాణప్రతిష్ఠ ఏప్రిల్ 7, 2007 (శనివారం) ఉదయము 08-49 గం.లకు (శుభ ముహూర్తం) జ్యోతిష్ పీఠాధీశ్వర జగద్గురు శంకరాచార్యులయిన స్వామి శ్రీ శ్రీ మాధవాశ్రమ మహారాజ, జ్యోతిర్మట్, బద్రీకాశ్రమము (హిమాలయాలు) వారి ఆధ్వర్యములో జరుపబడును.



గౌరవనీయులైన శ్రీ నరేంద్ర మోడీ,
గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు
ప్రథమ దర్శనము 11-59 గంటలకు గావించెదరు.

ఈ కార్యక్రమము శ్రీ ఎన్. వెంకట సీతారామాచార్యులు గారు, సలహాదారులు, ఆగమ సలహా మండలి, తిరుపతి వారి ఆధ్వర్యములో, తిరుపతి నుండి వచ్చిన 30 మంది వేద పండితుల సమక్షములో జరుపబడును.

కావున శ్రీ వేంకటేశ్వర స్వామి వారి భక్త జన కోటి ఈ పవిత్రమైన ప్రాణప్రతిష్ఠ కార్యక్రమమునకు విచ్చేసి, భగవంతుని దర్శనము గాంచి, ఆశీర్వాదములు పొందగోరెదము.

ఈ కార్యక్రమముతో పాటుగా అహ్మదాబాదు ఆంధ్ర మహాసభ స్థాపించి అరువది వసంతములు (1946-2006) నిండిన సందర్భముగా వజ్రోత్సవ వేడుకలు జరుపుటకు అహ్మదాబాదు ఆంధ్ర మహాసభ కార్య నిర్వాహక వర్గము నిర్ణయించినది. దాని ప్రకారము వివిధ సాంస్కృతిక కార్యక్రమములు 5-4-2007 నుండి 7-4-2007 వరకు జరుపబడును.



కె. సుబ్బారాయుడు,
ఆలయ ధర్మకర్త
మరియు కార్యవర్గ సభ్యులు.

# కార్యక్రమ వివరములు

**4-4-07**

| | |
|---|---|
| 8 గం.లకు | ప్రార్థన, శ్రీ విష్వక్సేన పూజ, వాస్తు పూజ, వాస్తు హోమము, అకల్మష హోమము |
| 9 గం.లకు | ఉత్సవ విగ్రహాల ఊరేగింపు - వినాయకని గుడి, బాపూనగర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా, గాయత్రీ మందిరము, లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియము, మార్కండేయుని గుడి, కేవల్ కాంట, ఎల్.జి. హాస్పటల్, జగన్నాథుని గుడి, జమాల్ పూర్, సంస్కార్ కేంద్ర, పాల్డీ, ఆశ్రమ్ రోడ్డు, టౌన్ హాల్, నెహ్రూ బ్రిడ్జి, ఇన్ కం టాక్స్ రోడ్డు, సోలా రోడ్, భుయంగ్ దేవ్ రోడ్, హై కోర్టు, గోతా - సుమారు సాయంత్రం 5 గం.లకు వేంకటేశ్వర దేవాలయ ప్రాంగణమును చేరును. |
| సా. 6 గం.లకు | మృత్సంగ్రహణము, అంకురారోపణము, నీరాజనము |

**5-4-07**

| | |
|---|---|
| 8 గం.లకు | పంచ గవ్యప్రాశన, పంచాగ్ని ప్రణయనము, బింబ శుద్ధి, పంచ గవ్యాధివాసము, కుంభా సాదనము, ఉక్తహోమము, నీరాజనము. |
| సా. 4 గం.లకు | ధృవ, ఉత్సవ మూర్తులు, శిఖర ధ్వజములకు గ్రామోత్సవము |
| సా. 6 గం.లకు | నిత్య ఉక్తహోమములు, నవ గ్రహ పూజ, హోమము, కుంభ పూజ, వేదాధ్యయనము, నివేదన, మంగళ శాసనము. |

**సాంస్కృతిక కార్యక్రమములుః**

| | |
|---|---|
| సా. 7 గం.లకు | శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యం మరియు బృందం, తిరుపతి గార్లచే నాదస్వర సంగీత కచేరీ |

**6-4-07**

| | |
|---|---|
| 8 గం.లకు | కలశారాధన, మూర్తిహోమం, చతుర్థశ కలశస్నవనము, క్షీరాధివాసము, జలాధివాసము, అధివాస హోమములు, విశేష పూజ, యంత్రానుష్ఠానములు, రత్నన్యాసము, యంత్రస్థాపన, బింబ పీఠారోహణము |
| సా. 5 గం.లకు | ప్రభూత బలి, ప్రోక్షణ, హోత్రము, మహా శాంతి హోమము, ఉక్తహోమములు, విమానాంగ హోమము, శయనాధి వాసము, సర్వ దేవార్చన, వేదాధ్యయనము, విశేషార్చన నివేదన. |

**సాంస్కృతిక కార్యక్రమముః**

| | |
|---|---|
| సా. 7-30 | గం.లకు గౌ. శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు, పార్లమెంటు సభ్యులు మరియు మాజీ గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు గారికి అహ్మదాబాదు ఆంధ్ర మహాసభ కార్య నిర్వాహక వర్గము వారిచే సన్మాన కార్యక్రమము |
| సా. 8-15 గం.లకు | శ్రీమతి కె.తిరుమల దేవి, హైదరాబాదు గారిచే అన్నమాచార్య కీర్తనలు |

# 7-4-2007 శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమ వివరాలు

- సుముహూర్తం : ది. 7-4-2007 (శనివారం) ఉదయం 08-49 గం.లకు అనూరాధ నక్షత్ర వృషభ లగ్నము నందు (కుంభ ప్రదక్షిణ, జీవ కళ్యాణము, మహా కుంభాభిషేకము మరియు పూర్ణాహుతి)
- ఉదయం 11 గం.లకు : జగద్గురు శంకరాచార్యుల వారి సంభాషణ, ప్రసంగము

గౌరవ అతిథులు :

శ్రీ కేశూభాయ్ పటేల్, పార్లమెంటు సభ్యులు,
మరియు గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి





శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు, పార్లమెంటు సభ్యులు,
మాజీ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు

- ముఖ్య అతిథులు :

శ్రీ జి. సుబ్బారావు, ఐ.ఏ.ఎస్., (Rtd.,)
మాజీ ప్రధాన కార్యదర్శి, గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వము

శ్రీ ఎ.పి.వి.ఎన్. శర్మ, ఐ.ఏ.ఎస్.,
కార్య నిర్వహణాధికారి, తిరుమల తిరుపతి దేవస్థానము, తిరుపతి.

మ. 1 గం.లకు : శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనానంతరము ప్రసాదము పంపిణీ మరియు అన్నదానము

## సాంస్కృతిక కార్యక్రమము

- సా. 7-30 గం.లకు : శ్రీ వేంకటేశ్వర కళ్యాణము - నృత్య రూప కల్పన
  గురు అనంత్ అపర్ణ కిరణ్ మీనన్, ముద్ర, అహ్మదాబాదు బృందంచే

## 8-3-2007

ఉదయం 10 గం.లకు : శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవము
శ్రీ వేంకటేశ్వర స్వామి వారి భక్త దంపతులచే




















తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ను వదిలి, ఉద్యోగ, వ్యాపారాల రీత్యా అహ్మదాబాదులో గత 60 సంవత్సరాలుగా నివసిస్తూ, ఇక్కడ స్థిరనివాసం ఏర్పరచుకొని తెలుగు వెలుగుల కళ, సంస్కృతి - సాంప్రదాయములను నిలుపుతూ, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ, తెలుగు వారి ఉనికిని, ప్రత్యేకతను మరియు అభిరుచులను గుజరాత్ ప్రజలకు చవిచూపిస్తూ, వారి ప్రేమ, అభిమానాలను పొందుతూ, వాటి ద్వారా ఆంధ్రప్రదేశ్ మరియు గుజరాత్ రాష్ట్ర ప్రజల మధ్య కళ మరియు సాంస్కృతిక అనుబంధాలను బలపరచే దిశలో అహ్మదాబాదు ఆంధ్ర మహాసభ ప్రముఖ పాత్ర వహించింది..

ఈ సందర్భంగా గత అరువది సంవత్సరాల ఉనికిని అహ్మదాబాదు ఆంధ్ర మహాసభ ఉత్సవ వేడుకలుగా జరుప నిశ్చయించడమైనది. ముఖ్యంగా గత పది సంవత్సరాలుగా (1996-2006) అహ్మదాబాదు ఆంధ్ర మహాసభ చేపట్టి, నిర్వహించిన కార్యక్రమాలు అత్యంత గణనీయము. కావున అహ్మదాబాదు ఆంధ్ర మహాసభ గత పది సంవత్సరాల అభివృద్ధి కార్యక్రమాలను

**స్వర్ణ దశాబ్ద ఉత్సవాలు - (1996-2006) గా జరుపుకుంటుంది.**

**AAMS**
అహ్మదాబాదు
ఆంధ్ర మహాసభ

అహ్మదాబాదు ఆంధ్ర మహాసభ యొక్క భవిష్యత్ ప్రజోపయోగ ప్రణాళికలు:

1. వేద విద్యాలయము మరియు కళా సాంస్కృతిక కేంద్రాలు
2. కళ్యాణ మంటపము మరియు తిరుమల తిరుపతి దేవస్థానము వారి సమాచార కేంద్రము
3. వృద్ధ జన పరిరక్షణా (Old Age Homes) కేంద్రము మరియు విద్యా కేంద్రాలను నెలకొల్పుట.

అహ్మదాబాదు, గుజరాత్ రాష్ట్రము నందు కలియుగ ప్రత్యక్ష దైవము, ఆంధ్రుల ఇలవేల్పు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయ నిర్మాణమునకు విరివిగా విరాళములను ఇచ్చి, సహకరించిన భక్త జన కోటికి ధన్యవాదములర్పిస్తూ,

ఓం శ్రీ వేంకటేశాయ నమః

| | | |
|---|---|---|
| ద్వారకానాథ్ గుప్త<br>అధ్యక్షులు | కె. సుబ్బారాయుడు<br>కార్యదర్శి | కె.ఎస్.ఎమ్. ప్రసాద్<br>కోశాధికారి |

ఆలయ ధర్మకర్త

శ్రీ కొల్లిపర సుబ్బారాయుడు

| స్థపతి | శిల్పి |
|---|---|
| శ్రీ చక్రధర్, తిరుపతి | శ్రీ వి. సూరిబాబు, తిరుపతి |

## సలహా దారులు

| | |
|---|---|
| శ్రీ జి. సుబ్బారావు, ఐ.ఏ.ఎస్., | శ్రీ ఎ. కోటి రెడ్డి |
| శ్రీ కె. నిత్యానందము, ఐ.పి.ఎస్., | శ్రీ ఎస్. వి. రాజు |
| శ్రీ కె. శ్రీనివాస్, ఐ.ఏ.ఎస్., | డా. రవి రావు |
| శ్రీ పి.వి.పి.సి. ప్రసాద్ | |

## ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు

| | |
|---|---|
| శ్రీ ద్వారకానధ్ గుప్త | శ్రీ పి. వెంకట రమణ |
| శ్రీ ఎన్. బోసు బాబు | శ్రీ కె.ఎస్.ఎమ్. ప్రసాద్ |
| శ్రీ వి.ఎస్. గోపాలకృష్ణ | శ్రీ జి. సత్యనారాయణ |
| శ్రీ ఎమ్. పున్నారావు | డా. ఎల్. హెచ్. రావు |
| శ్రీ వై.జె. రెడ్డి | శ్రీ టి. జానకీరామ్ |

## కుంభాభిషేకము కమిటీ సభ్యులు

| | |
|---|---|
| శ్రీ ఎస్.కె.ఎస్. చార్యులు | శ్రీ ఎమ్.వి.గోపాలకృష్ణ |
| శ్రీ డి.ఆర్.ఎమ్. సముద్రయ్య | శ్రీ ఎస్. శ్రీనివాసులు |
| శ్రీ ఎస్. పి. ఎస్. రావు | శ్రీ విజయ విఠల్ |
| శ్రీ నాగేష్ దేవులపల్లి | శ్రీ సదానంద్ |
| శ్రీ బి.గంగాధర్ | శ్రీ ఎ. అలెగ్జాండర్ |
| శ్రీ ఓ. భార్గవరామ్ | శ్రీ టి.వి.ఆర్. మూర్తి |
| శ్రీ టి.ఎస్. శంకర రావు | శ్రీ వై. హనుమాన్ ప్రసాద్ |
| శ్రీ బి. బుచ్చిబాబు | శ్రీ జి. వేణుగోపాల రావు |
| శ్రీ పి. దేవరాజ్ | శ్రీ డి. వి. రావు |



శ్రీ మలయప్ప స్వామి మరియు శ్రీదేవి, భూదేవి


శ్రీ గోవిందరాజ స్వామి



శ్రీ మలయప్ప స్వామి


శ్రీ మలయప్ప స్వామి మరియు శ్రీదేవి, భూదేవి


శ్రీ మలయప్ప స్వామి


పద్మావతి అమ్మవారు


శ్రీ మలయప్ప స్వామి


శ్రీ మలయప్ప స్వామి మరియు శ్రీదేవి, భూదేవి


శ్రీరాములవారు


శ్రీ మలయప్ప స్వామి మరియు శ్రీదేవి, భూదేవి


శ్రీ మలయప్ప స్వామి


శ్రీకృష్ణుడు